వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 163 విశాఖపట్నం, 08 ఏప్రియల్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## గంగా పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించిన రాజ్యసభ సభ్యులు జీవీఎల్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వారణాసిలో ఈనెల 22వ తారీకు నుండి ప్రారంభం కానున్న గంగా పుష్కరాల ఏర్పాట్లపై రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు వివిధ ఉన్నతాధికారులతో ఈరోజుసమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 22 నుంచి మే 3 వరకు గంగా పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో ఈ గంగా పుష్కరాలకు ప్రధానంగా తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరవుతారని భావిస్తున్నారు..

జీవీఎల్ నరసింహారావు ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, వారణాసి ఆయనకు నోడల్ జిల్లాగా ఉంది..

జీవీఎల్‌తో సమన్వయం చేసుకుంటూ వారణాసి జిల్లా ఉన్నతాధికారులు, యంత్రాంగం భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ రాజలింగం,పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధిపతులతో పాటు,వివిధ తెలుగు ఆశ్రమాలు,ధర్మశాలల ప్రతినిధులు పాల్గొన్నారు..

సమీక్షా సమావేశానికి ముందు ఎంపీ జీవీఎల్ కాశీవిశ్వనాథుడిని దర్శించుకుని వివిధ గంగా ఘాట్లను సందర్శించి భక్తులకు అధికార యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు



తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. మూడు రోజుల వరుసల సెలవులతో భక్తులు పోటెత్తారు. శ్రీవారి దర్శనానికి దాదాపు 30 గంటల సమయం పడుతోంది. సాయంత్రం లోగా రద్దీ తగ్గకపోతే, రేపు ఉదయం వరకు క్యూ లైన్లలో ప్రవేశం రద్దు చేసే ఆలోచన చేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల పైన ఎప్పటికప్పుడు ఈవో ధర్మారెడ్డి అధికారులకు సూచనలు చేస్తున్నారు. భక్తులకు తాగు నీరు, అన్న ప్రసాదాలు అందిస్తున్నారు. సర్వదర్శనానికి టోకెన్లు లేకుండా వచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2లోని కంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి.

గోగర్భం జలాశయం వరకు క్యూలైన్ చేరింది. శ్రీవారి దర్శనానికి 30 కంపార్టుమెంటుల్లో భక్తులు వేచి ఉన్నారు. ఇదే సమయంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి కీలక ప్రకటన చేసారు. సుదర్శనం సత్రాల స్థానంలో నూతన అతిథిగృహాలను నిర్మిస్తామని ధర్మారెడ్డి వెల్లడించారు. మార్చి మాసంలో 20లక్షల 57వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ సారి మార్చి నెలలో హుండీ ఆదాయం రికార్డ్ స్థాయికి చేరింది. హుండీ ద్వారా రూ.120.29 కోట్ల ఆదాయం లభించిందని ధర్మారెడ్డి వెల్లడించారు. కోటి 2లక్షల లడ్డులను భక్తులకి విక్రయించామని తెలిపారు. 38 లక్షల 17వేల మంది భక్తులకి అన్నప్రసాద వితరణ చేశామన్నారు. శుక్రవారం శ్రీవారి ఆలయంలో సమయా భావం కారణంగా నిజపాద దర్శనాన్ని పున్నరుద్ధరించలేమని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు.

అరవింద్ నేత్రాలయంలో ఐ బ్యాంకు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్నదానంలో నాణ్యతని పెంచేందుకు ఇక పై టెండర్ల ద్వారా కాకుండా మిల్లర్ల ద్వారా బియ్యాని సేకరిస్తామన్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. తిరుమలలోని శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబురు తీర్థముక్కోటిలో 36,200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. తుంబురు తీర్థానికి వెళ్ళే భక్తుల సౌకర్యార్థం టీటీడీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. టిటిడి భద్రతా విభాగం, పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కలసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

## ఆసరా తోనే మహిళాభ్యుదయం : మేయర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ ఆసరా తోనే మహిళాభ్యుదయం జరుగుతుందని ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఉత్తర నియోజకవర్గం పరిధిలోని, డిఎల్బి క్రీడా ప్రాంగణం నందు స్వయం సహాయక సంఘాల కు వైయస్సార్ ఆసరా వారోత్సవాలు సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్లమెంటు సభ్యులు ఎం వి.వి.సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగిన్నాడు దేశాభివృద్ధి జరుగుతుందని నమ్మకముతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సంక్షేమ పథకాల అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. నేడు వైయస్సార్ ఆసరా వారోత్సవాల సందర్భంగా ఉత్తర నియోజకవర్గం పరిధిలోని ఎస్ హెచ్ జి 3,223 గ్రూపులలోని 33,249మంది సభ్యులకు రూ.20.30 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా వైయస్సార్ ఆసరా మూడవ విడత ఎస్ హెచ్ జి

(మిగతా 2లో)


## గ్రేడ్-2 వీఆర్వోల ప్రమోషన్‌కు మార్గం సుగమం

అమరావతి: గ్రేడ్-2 వీఆర్వోలకు ప్రభుత్వం ప్రమోషన్ చానల్ కల్పించింది. ఈ మేరకు ఏపీ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ సర్వీస్ రూల్స్‌ను సవరిస్తూ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిప్రకారం గ్రేడ్-2 వీఆర్వోలకు ప్రమోషన్లకు అవకాశం ఏర్పడుతుంది.

ఈ మేరకు గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా ప్రమోషన్ చానల్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్%--%166 ప్రతిని రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి రవీంద్రరాజుకు గురువారం అందజేశారు. ప్రభుత్వం జీవో జారీ చేయడంపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ నాయకులు హర్షం వ్యక్తంచేశారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహన్ రెడ్డి, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ నాయకులు దేవరాజు, గోపాలకృష్ణ, ఆరుమళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి మాజీ సీఎం నల్లారి కిరణ్



ఇన్నాళ్లు స్తబ్దుగా ఉంటున్న ఏపీ బీజేపీలో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటివరకూ కేవలం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీ స్థాయి నేతలే బీజేపీలో చేరుతుండగా.. ఇవాళ ఏకంగా ఓ మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. దీంతో ఇప్పుడు రాష్ట్రస్థాయిలో బీజేపీని నడిపిస్తున్న వారందరిలోనూ గుబులు మొదలైంది. అసలే రాష్ట్రస్థాయిలో నేతలతో సంబంధంలేకుండానే తనకున్న పరిచయాలతో నేరుగా ఢిల్లీ వెళ్లి పార్టీలో చేరిన కిరణ్ పై పార్టీ రాష్ట్ర చీఫ్ సోము స్పందించారు.

బీజేపీలో కిరణ్ కుమార్ రెడ్డి ఎంట్రీపై ఇప్పటివరకూ పెద్దగా మాట్లాడని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఇవాళ మాత్రం స్పందించారు. కిరణ్ చేరికను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. కిరణ్ కు ఉదయం ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పినట్లు సోము తెలిపారు. త్వరలో కిరణ్ తో భేటీ అయి రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై చర్చించబోతున్నట్లు సోము వీర్రాజు వెల్లడించారు. దీంతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతోందో సోము చెప్పినట్లయింది.

మరోవైపు బీజేపీలో కిరణ్ కుమార్ రెడ్డి చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని సోము వీర్రాజు తెలిపారు. కిరణ్ చేరికతో బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుతుందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని సోము వీర్రాజు తెలిపారు. వాస్తవానికి ఏపీలో సోము వీర్రాజు హయాంలో కాపుల పార్టీగా పేరు తెచ్చుకుంటున్న బీజేపీలోకి కిరణ్ ఎంట్రీతో రాజకీయం వేడెక్కబోతోందన్న సంకేతాలు వినిపిస్తున్నాయి.

(మిగతా 2లో)

## సికింద్రాబాద్- తిరుపతి 'వందేభారత్' నేడే ప్రారంభం



తెలుగు రాష్ట్రాల మధ్య మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలెక్కేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సెమీ హైస్పీడ్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ సికింద్రాబాద్ నుంచి శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. అత్యాధునిక హంగులు.. విమాన తరహా ప్రయాణ అనుభూతిని కలిగించే ఈ రైలు నల్గొండ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు స్టేషన్లలో ఆగుతుందని ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడిచే (20701) రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. అలాగే, తిరుపతి-సికింద్రాబాద్ (20702) రైలు తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి మధ్యాహ్నం 3.15గంటలకు బయల్దేరి రాత్రి 11.45గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. మంగళవారం మినహా మిగిలిన రోజుల్లో ఈ రైలు సేవలందిస్తుంది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఈ రైలులో టికెట్ల ధరలను పరిశీలిస్తే.. సికింద్రాబాద్ నుంచి తిరుపతి

(మిగతా 2లో)

## మళ్లీ ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో నిలిచిపోయిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి శుక్రవారం నుంచి ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులతో మంత్రి అమర్నాథ్ తుమ్మ పాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఇటువంటి కార్యక్రమం దేశంలోని మరే రాష్ట్రంలోనూ జరగలేదని ఆయన చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న ధైర్యంతో ప్రజల ముందుకు వెళ్తున్నామని అమర్నాథ్ చెప్పారు. అంతేకాకుండా స్థానిక సమస్యలను తెలుసుకుని వాటిని ఎక్కడికక్కడ పరిష్కరించడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

(మిగతా 2లో)

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఆసరా తోనే మహిళాభ్యుదయం : మేయర్

గ్రూపులకు జమ చేస్తున్నారని, దేశ చరిత్రలోనే మహిళా అద్భుతయానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి మన జగనన్ననని తెలిపారు. ప్రభుత్వ పాలనలో 50% రిజర్వేషన్ మహిళకే కేటాయించిన ముఖ్యమంత్రి మన వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, జగనన్నే మన భవిష్యత్తు అనే వినూతన కార్యక్రమానికి శ్రీకారం నేటి నుండి చుట్టారని దీనిలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొంటున్నారని, గత నాలుగు సంవత్సరాల నుండి అభివృద్ధితోపాటు జగనన్న అమల చేస్తున్న నవరత్నాలలో ఉన్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి వివరించడం జరుగుతుందని, గత ప్రభుత్వం అమలు చేసిన జన్మభూమి కమిటీ కి నేడు జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థకు వ్యత్యాసం చూడాలని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి పథకం పేదవాడి ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు అందుతుందని పేర్కొన్నారు.

అనంతరం నగర మేయర్ మాట్లాడుతూలి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతని, వారి అభ్యుదయానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వారిని పైకి తీసుకురావడం జరుగుతుందని అందులో భాగంగా వైయస్సార్ ఆసరా కింద స్వయం సహాయక సంఘాలకు నగదు బ్యాంకులో జమ చేయడం జరిగిందని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని, ప్రతి అవ్వ తాత కు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ప్రతి నెల ఒకటవ తేదీన నిద్రలేపి పించిన అందిస్తారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పీకే సీఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, డిప్యూటీ మేయర్ కట్టుమూరు సతీష్, మాజీ శాసనసభ్యులు తైనాల కుమార్, బీసీ కార్పొరేషన్ సభ్యులు పక్కి దివాకర్, వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కంప హనూక్, సారిపిల్లి గోవింద్, అల్లు శంకరరావు, అనిల్ కుమార్ రాజు, సాడి పద్మా రెడ్డి, బర్కత్ అలీ, ముర్రు వాణి, రొయ్యి వెంకటరమణ, వావులపల్లి ప్రసాద్, వైయస్ఆర్సీపీ మహిళా నాయకురాలు పి రమణకుమారి, మాజీ కార్పొరేటర్ వెంగళరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపి నాయుడు, పెద్ద ఎత్తున మహిళ లబ్ధిదారులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీలోకి మాజీ సీఎం నల్లారి కిరణ్

అయితే రాష్ట్రంలో రెడ్ల పార్టీ వైసీపీ అధికారంలో ఉండటంతో దాన్ని ఢీకొట్టేందుకు మరో రెడ్డిని తీసుకొస్తే మంచిదని బీజేపీ భావించినట్లు తెలుస్తోంది. అందుకే 2014 తర్వాత యాక్టివ్ గా లేని కిరణ్ ను వెతుక్కొచ్చి మరీ పార్టీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే కిరణ్ కు పార్టీలో ఎలాంటి పదవి ఇస్తారన్న దానిపై భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

### సికింద్రాబాద్- తిరుపతి 'వందేభారత్' నేడే ప్రారంభం

ఏసీ చైర్‌కార్ టికెట్ ధర రూ.1680, ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ టికెట్ ధరను రూ.3080లుగా నిర్ణయించారు. అదే, తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు ఏసీ ఛైర్‌కార్ టికెట్ ధర రూ.1625, ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ టికెట్ ధరను రూ.3030లుగా పేర్కొన్నారు. ఈ రెండు ధరల్లో స్వల్ప వ్యత్యాసం గమనించవచ్చు. సికింద్రాబాద్-తిరుపతి టికెట్ ధరలను పరిశీలిస్తే బేస్ ఫేర్ రూ.1168గా నిర్ణయించారు. రిజర్వేషన్ ఛార్జీ రూ.40, సూపర్ ఫాస్ట్ ఛార్జీ రూ.45, మొత్తం జీఎస్టీ రూ.63గా పేర్కొన్నారు. రైల్లో సరఫరా చేసే ఆహార పదార్థాలకు గానూ రూ.364 చొప్పున ఒక్కో ప్రయాణికుడి నుంచి క్యాటరింగ్ ఛార్జీ వసూలు చేయనున్నారు. అదే తిరుపతి- సికింద్రాబాద్ రైల్లో బేస్ ఛార్జీని రూ.1169గా పేర్కొన్నారు. కేటరింగ్ ఛార్జీని మాత్రం రూ.308గా పేర్కొన్నారు. దీంతో అప్ అండ్ డౌన్ ఛార్జీల్లో వ్యత్యాసం నెలకొంది.

**సికింద్రాబాద్ నుంచి ఒక్కో స్టేషన్‌కు ఛార్జీలు ఇలా..(ఛైర్‌కార్)**

సికింద్రాబాద్ నుంచి నల్గొండ - రూ.470, సికింద్రాబాద్ నుంచి గుంటూరు - రూ.865, సికింద్రాబాద్ నుంచి ఒంగోలు - రూ.1075, సికింద్రాబాద్ నుంచి నెల్లూరు - రూ.1270, సికింద్రాబాద్ నుంచి తిరుపతి - 1680.

**ఎగ్జిక్యూటివ్ ఛార్జీలు:** సికింద్రాబాద్ నుంచి నల్గొండ - రూ.900, సికింద్రాబాద్ నుంచి గుంటూరు - రూ.1620, సికింద్రాబాద్ నుంచి ఒంగోలు - రూ.2045, సికింద్రాబాద్ నుంచి నెల్లూరు - రూ.2455, సికింద్రాబాద్ నుంచి తిరుపతి -3080.

### మళ్లీ ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం

ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. తుమ్మపాలలోని లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి, వారికి మంజూరైన లబ్ధి పత్రాలను అమర్నాథ్ అందజేశారు. స్థానికులు తమ సమస్యలను మంత్రి అమర్నాథ్ కు తెలపగా, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సందర్భంగా సోషల్ వెల్ఫేస్ గర్ల్స్ హాస్టల్ లో 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. హాస్టల్లో ఆయన పరిశీలించి విద్యార్థినులతో ముచ్చటించారు. ఆ తర్వాత స్థానిక సచివాలయంలో కూర్చుని మండల పరిధిలోని అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన నిర్మాణాలను పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అర్హత ఉండి, సాంకేతికపరంగా పథకాలు అందని వారు మంత్రి అమర్నాథ్ ను కలిసి వారి సమస్యలు చెప్పుకున్నారు. వీటికి వెంటనే పరిష్కార మార్గం చూపించాలని అధికారులను సచివాలయ సిబ్బందిని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బీసెట్టి వరాహ సత్యవతి, ఎంపీపీలు గొర్లి సూరిబాబు, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్యకుమారి, సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, వైస్ సర్పంచ్ చిన్నా, పంచదార్ల కన్నా రావు, వద్మాది భారతి అశోక్, పన్నీరు వెంకట లక్ష్మి, ఆడారి సూరిబాబు, పి. కోటేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు మెంబెర్లు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నుంచి పోటీ చేస్తున్న నందమూరి సుహాసిని

నందమూరి తారకరాముని మనవరాలు. నందమూరి హరికృష్ణ ఏకైక కుమార్తె అయిన సుహాసిని ఏపీ రాజకీయాల మీద దృష్టి పెట్టారా అంటే జవాబు అవును అని వస్తోంది. నందమూరి వంశంలో మూడవ తరంలో రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేసిన మొదటి వ్యక్తి ఆమె. 2018 ఎన్నికల్లో తెలంగాణాలోని కూకట్ పల్లి నుంచి సుహాసిని పోటీ చేశారు. అప్పట్లో అదొక పెద్ద సంచలనం.

ఆ ఎన్నికల్లో నందమూరి సోదరికి జూనియర్ ఎన్టీఆర్ కళ్యాణ్ రామ్ డైరెక్ట్ గా ప్రచారం చేసి పెట్టలేదు. కానీ ట్విట్టర్ ద్వారా తమ సోదరి గెలవాలని కోరుకున్నారు. ఆ ఎన్నికల్లో ఆమె ఓడారు. కానీ ఆమె రాజకీయాల పట్ల ఆసక్తిని మాత్రం ఇంకా పెంచుకున్నారనే అంటున్నారు.

ఈసారి ఆమె తెలంగాణా నుంచి కాకుండా ఏపీ నుంచి పోటీ చేయాలని చూస్తున్నారుట. ఆమె ఏపీలో పోటీ చేస్తారు అని చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. అయితే ఆ సీటు గుడివాడ అని కూడా చెబుతూ వచ్చారు. అయితే ఇపుడు మాత్రం సీటు మారింది. గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట నుంచి ఆమె బరిలోకి దిగుతారు అంటున్నారు. నిజానికి ఈ సీటు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుది.

ఆయన 2014 ఎన్నికల్లో సడెన్ గా రాజకీయ అరంగేట్రం చేసి మంచి మెజారిటీతో గెలిచారు. ఆ మీదట



మంత్రి కూడా అయిపోయి అయిదేళ్ల పాటు అధికారం చలాయించారు. ఆయనకు అక్కడ మంచి పట్టు ఉంది. చిలకలూరిపేటలో కమ్మ సామాజికవర్గం కూడా ఎక్కువ. అదే టైం లో బీసీలు కూడా ఎక్కువగా ఉంటారు. దాంతో కమ్మ వర్సెస్ బీసీస్ అన్న కార్డుతో 2019 ఎన్నికల్లో జగన్ విడదల రజనీకి టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు. గత ఏడాది ఆమెను మంత్రిని చేశారు.

అలా చిలకలూరిపేట ప్రజలకు మంత్రి ఎపుడూ ఉంటూ వస్తున్నారు. ఇక 2024లో మరోసారి విడదల రజనీకే టికెట్ ఖాయమని అంటున్నరు. ఆమెకు లైన్ క్లియర్ చేయడానికే అక్కడ ఉన్న సీనియర్ నేత మర్రి రాజశేఖర్ కి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి పెద్దల సభకు పంపారని అంటున్నారు. ఇక ప్రత్తిపాటి పుల్లారావు ఈ మధ్య జోరు పెంచారు. వచ్చే ఎన్నికలలో పోటీ కోసం సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.

ఇపుడు ఆ సీటు నుంచి నందమూరి సుహాసినిని పోటీకి దించాలనుకుంటే ఆయన ఏమి అంటారో అన్నది కూడా ఉంది. అయినా సరే చంద్రబాబు ఎవరిని ఎక్కడ నిలబెట్టినా ఓకే అనక తప్పదు. ఇక నందమూరి సుహాసిని అయితే ఫ్రెష్ లుక్ అవుతుంది. పైగా కమ్మలు అధికంగా ఉన్న చోట ఆమె వైపు వారంతా పోలరైజ్ అయి మంచి విజయం దక్కే చాన్స్ ఉంటుంది అని అంటున్నారు. ఇక నందమూరి రక్తం అన్న సెంటిమెంట్ ఎటూ ఉంది.

మరో వైపు రజనీ పట్ల ఉన్న వ్యతిరేకతను పూర్తి స్థాయిలో ప్రత్తిపాటి సొమ్ము చేసుకోలేకపోవచ్చు అన్న డౌట్ తోనే సుహాసినిని దించాలని బాబు ప్లాన్ చేస్తున్నారు అని అంటున్నారు. అదే విధంగా మొదట టీడీపీలో చేరి చంద్రబాబుని ఆకాశానికి ఎత్తిన విడదల రజనీ కేవలం సీటు కోసమే వైసీపీలోకి ఫిరాయించి బాబు మీద ఘాటైన విమర్శలు చేస్తూ వస్తున్నారు. దాంతో ఆమెను ఎలాగైనా ఓడించాలని టీడీపీ పట్టుబట్టి ఉంది. దానికి తగిన అభ్యర్థిగా సుహాసినిని ఎంచుకున్నారు అంటున్నారు.

ఇక ఆమె ఏపీ పాలిటిక్స్ లోకి అడుగుపెట్టి ఈసారి కచ్చితంగా గెలిచి అసెంబ్లీకి వెళ్తారు అని అంటున్నారు. మొతానికి చూస్తే బాబు వైసీపీ మంత్రులందరి మీద మాస్టర్ మైండ్ తోనే సరైన క్యాండిడేట్లను ఎంపిక చేస్తున్నారు అని అంటున్నారు. నందమూరి సోదరి పోటీకి దిగితే ఆమె తరపున జూనియర్ ఎన్టీఆర్ ప్రచారానికి వస్తారా అన్నది కూడా చర్చగా ఉంది మరి.

### ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుదారులకు శుభవార్త



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ జివిఎంసికి చెల్లించ వలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల పై 5 శాతం రాయితీ ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపు దారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ 2023 - 24 ఆర్థిక సంవత్సరం గాను ఏప్రిల్ 30వ తేదీ లోపు ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రాయితీ కల్పించిందని, పన్ను చెల్లింపుదారులు gvmc.gov.in లేదా cdma.ap.gov.in ఆన్లైన్ ద్వారా గాని, paytm ద్వారా గాని లేదా అన్ని జోనల్ కార్యాలయాలలో, జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సౌకర్యం కేంద్రాల నందు నగదు/ డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.

కావున ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని నగరాభివృద్ధికి సహకరించవలెనని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

### బీచ్ పార్కు కాకినాడ ప్రాంతానికి తలమానికం : కురసాల కన్నబాబు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** శనివారం సాయంత్రం 04.00 గంటలకు, గౌరవ మాజీ మంత్రి వర్యులు మరియు కాకినాడ రూరల్ నియోజక వర్గ శాసన సభ్యులు కురసాల కన్నబాబు, గౌరవ కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ ఆధారిటీ చైర్ పర్సన్ శ్రీమతి రాగిరెడ్డి చందకళా దీప్తి కుమార్ సమక్షములో కాకినాడ బీచ్ పార్కు పనులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు కాపుడా వైస్ చైర్మన్, టూరిజం, సోలార్ మరియు ఇంజనీరింగ్ అధికారులతోనూ మరియు పనులను చేపట్టిన తనీజా ఏరో స్పేస్ ఏజెన్సీతోను ప్రస్తుత పని స్థితిగతులపై చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, సాధ్యమైనంత తొందరలో బీచ్ పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించియున్నారు.

తదుపరి గౌరవ శాసన సభ్యులు, పత్రికా ముఖముగా మాట్లాడుతూ, కరోనా పరిస్థితుల వల్ల కేంద్రం నుంచి కాకినాడ బీచ్ పార్కు సాంకేతిక అనుమతులు రావటానికి కొంత ఆలస్యం అయినప్పటికి, ఈ బీచ్ పార్కు భారత నావికా దళము పర్యాటక కార్యాకలాపాలను పెంపొందించటానికి మరియు భారత సాయుధ దళాల కార్యకలాపాలపై యువతలో అవగాహన కల్పించటానికి కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ ఆధారిటీ వారి నిధులతో M/s Taneja Aerospace & Aviation Limited అనే నిర్వహణ ఏజెన్సీ ద్వారా "డి కమీషన్డ్ ఎయిర్ క్రాఫ్ట్" TU-142M ను బీచ్ పార్కు నందు ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియముగా ప్రాజెక్ట్ వ్యయము రూ.5.89 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టడమైనదని, ఇప్పటికే చిల్డ్రన్ పార్క్, ఓపెన్ ఎయిర్ థియేటర్ మరియు HPT-32 Trainee Aircraft వంటి పనులు పూర్తి అయ్యాయని, ఇంకా ఎయిర్ క్రాఫ్ట్ చుట్టూ పార్కు మరియు సుందరీకరణ పనులను కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ ఆధారిటీ వారి రూ.1.58 కోట్ల నిధులతో ఎపి టూరిజం డెవలప్ మెంట్ వారి ద్వారా చేపట్ట బడినవని, NREDCAP కాకినాడ వారి ద్వారా రూ.35.00 లక్షల అంచనాతో 15 KW బ్యాటరీ బ్యాకప్ తో 35 KW సోలార్ పవర్ రూఫ్ టాప్ సిస్టమ్ లను ఇన్ స్టాల్ చేయుటకు మరియు బీచ్ పార్కు సమీపములో పిల్లలకు ఆహ్లాదం కొరకు ప్రత్యేకముగా వినోద ఉద్యాన వన వస్తువులతో థీమ్ పార్కును, ఫోటోసూట్ ను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించటమైనదని, ఈ పార్క్ అభివృద్ధిలో గౌరవ కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ ఆధారిటీ చైర్ పర్సన్ శ్రీమతి రాగిరెడ్డి చందకళా దీప్తి కుమార్ మరియు వైస్ ఛైర్మన్ K. సుబ్బారావు ప్రత్యేక చొరవ చూపారని, ఈ బీచ్ పార్కు కాకినాడ ప్రాంతానికి తలమానికం అవుతుందని తెలిపారు.


పంచాంగం

శనివారం 08-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత ఋతువు
చైత్ర మాసం

తిథి : బ. విదియ ఉ. 09.51
నక్షత్రం : స్వాతి ప. 01.54
వర్జ్యం : రా. 07.29 ల 09.03





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.


బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


### విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి టి.మల్లికార్జునరావు దంపతులు శుక్రవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. సతీసమేతంగా రాజశ్యామలా అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. పీఠ ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను కూడా సందర్శించారు. స్వర్ణ మందిరంలో నిత్య పీఠార్చన అందుకుంటున్న పీఠాన్ని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు.



Azadi Ka Amrit Mahotsav

# రూ.11,300 కోట్ల పైన విలువకు ప్రాజెక్టులతో తెలంగాణాలో ఒక నూతన అభివృద్ధి శకం ప్రారంభం



## ప్రారంభోత్సవం, శంకుస్థాపన మరియు రైల్వేలు, రోడ్డు మరియు ఆరోగ్య రంగాల యొక్క ప్రాజెక్టులు జాతికి అంకితం చేయుట

### దిగువ తెల్పినవి ప్రారంభోత్సవం

**సికింద్రాబాద్ - తిరుపతి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్**

• తిరుపతి వద్ద శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కొరకు సౌలభ్యం • ప్రస్తుతమున్న సగటు 12 గంటలకు బదులుగా సికింద్రాబాద్ నుండి తిరుపతికి 8 గంటల 30 నిమిషములు • నల్లగొండ, గుంటూరు, ఒంగోలు మరియు నెల్లూరు వద్ద హాల్ట్స్ • వారంలో ఆరు రోజులు • 160 కెఎంపిహెచ్ వేగంతో చేరుకొనే సామర్థ్యం • కవచ్ (రైళ్ళు ఢీకొనుట నిరోధించు సిస్టం) ఏర్పాటు చేయబడినది • 'మేక్ ఇన్ ఇండియా' ప్రాజెక్టు

&

**హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగరాల రీజియన్ యొక్క సబర్బన్ సెక్షన్‌లో 13 కొత్త ఎంఎంటిఎస్ సేవలు**

• సికింద్రాబాద్- మేడ్చల్ మరియు ఫలక్‌నుమా - ఉందానగర్ యొక్క సబర్బన్ సెక్షన్లలో మొదటి సారి ఎంఎంటిఎస్ కార్యకలాపాలు ప్రారంభించబడినవి. • ఎంఎంటిఎస్ సర్వీసెస్ నెట్‌వర్క్ ప్రస్తుతమున్న 48 కి.మీ.ల నుండి 90 కి.మీ.లకు పొడిగింపు • సబర్బన్ రవాణాలో అత్యంత తక్కువ ఖర్చు • మహిళా బోగీలలో ఆన్‌బోర్డు సిసిటివిలతో సురక్షితమైన ప్రయాణం • అత్యంత సామర్థ్యము గల బోగీలు, విద్యార్థులు, రోజువారీ రాకపోకలు సాగించేవారు మరియు మహిళల కొరకు అనుకూలమైనవి.

### శంకుస్థాపన

**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ యొక్క పునరాభివృద్ధి**

• మల్టీమోడల్ ఇంటిగ్రేషన్, రూఫ్ ప్లాజా, వికలాంగులకు అనుకూలం, గ్రీన్ బిల్డింగ్

**ఎన్‌హెచ్-150 సి యొక్క అకాల్‌కోట్ -కర్నూలు సెక్షన్ యొక్క 6 లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ రహదారి**

• సూరత్ మరియు చెన్నై మధ్య దూరం 280కి.మీ.లు మరియు ప్రయాణ సమయం 06 గంటలు తగ్గుతుంది.

**ఎన్‌హెచ్-167 ఎన్ యొక్క మహబూబ్‌నగర్-చించోలి సెక్షన్ యొక్క పేవ్డ్ షోల్డర్లతో 2 లేన్/4 లేననకు వెడల్పు చేయుట**

• రీజియన్ యొక్క సాంఘిక - ఆర్థిక అభివృద్ధి మెరుగుపర్చుట. పర్యాటకం మెరుగుపర్చుట.

**ఎన్‌హెచ్-167కె యొక్క కల్వకుర్తి - కొల్లాపూర్ సెక్షన్ యొక్క పేవ్డ్ షోల్డర్లతో 2 లేన్లకు వెడల్పు చేయుట**

• హైదరాబాద్ నుండి తిరుపతి, నంద్యాల నుండి చెన్నై వరకు 80కి.మీల దూరం మరియు ప్రయాణ సమయం తగ్గుతుంది.

**తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ రాష్ట్రాలలో 4 లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే సెక్షన్ (ఎన్‌హెచ్ 365బిజి యొక్క ఖమ్మం - దేవరపల్లి సెక్షన్) యొక్క నిర్మాణం**

• తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల మధ్య అనుసంధానం పెంపు • హైదరాబాద్ నుండి విశాఖపట్నం వరకు మెరుగైన అనుసంధానం • రాజమండ్రి నుండి హైదరాబాద్ మధ్య 56 కి.మీ.ల దూరం తగ్గుతుంది.

**ఎన్‌హెచ్ 161 బి యొక్క నిజాంపేట్ - నారాయణ్‌ఖేడ్ - బీదర్ సెక్షన్ యొక్క పేవ్డ్ షోల్డర్లతో 2 లేన్లకు వెడల్పు చేయుట**

• ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందిలేని రాకపోకలు మరియు వ్యవసాయ ఉత్పత్తులు మరియు తయారీ వస్తువుల యొక్క సత్వర, తక్కువ ఖర్చుతో రవాణా

**అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, బీబీ నగర్**

• వైద్య సంరక్షణ, అకడమిక్స్ మరియు పరిశోధనలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఎక్స్‌లెన్స్

• తెలంగాణ ప్రజలకు సమగ్ర, నాణ్యమైన మరియు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందజేయుటకు

### జాతికి అంకితం

**సికింద్రాబాద్ - మహబూబ్‌నగర్ మధ్య రైల్వే లైన్ (85 కి.మీ.లు) యొక్క విద్యుద్దీకరణతో డబ్లింగ్**

• సికింద్రాబాద్ నుండి చెన్నై మరియు సికింద్రాబాద్ నుండి బెంగళూరు వరకు ఎలక్ట్రిక్ ఇంజన్‌తో పోవుట ద్వారా సగటు వేగం పెంచబడినది.

## నరేంద్రమోదీ

ప్రధానమంత్రి

గారిచే

8 ఏప్రిల్ 2023 | పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్ వద్ద | ఉదయం 11.15 గం॥లు

### వీరి సమక్షంలో

**తమిళిసై సౌందర రాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె.చంద్రశేఖర్‌రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**అశ్విని వైష్ణవ్**
రైల్వేలు, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్ర మంత్రివర్యులు

**జి.కిషన్ రెడ్డి**
పర్యాటక, సాంస్కృతిక మరియు ఈశాన్య రీజియన్ అభివృద్ధి శాఖా కేంద్ర మంత్రివర్యులు

DD NEWS ఈ కార్యక్రమాన్ని డిడి న్యూస్‌లో ప్రత్యక్షంగా వీక్షించవచ్చును.

# జగనన్నే మా భవిష్యత్తు : అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం అర్బన్ రూరల్ ల్లో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమం ఎమ్మెల్యే అలజంగి జోగారావుఘనంగా ప్రారంభించారు. కన్వీనర్లు, గృహ సారదులు, వాలంటీర్లుతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వివరించి ప్రజా సర్వే చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టిన ఎమ్మెల్యే జోగారావు పార్వతీపురం: ఈరోజు ఉదయం నుంచే ప్రారంభమైన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గ స్థానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు నియోజకవర్గ కేంద్రంలో గల పురపాలక సంఘం 6వ వార్డు నవిరి కాలనీ వద్ద నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంనకు శ్రీకారం చుట్టి ఘనంగా ప్రారంభించడం జరిగినది. కార్యక్రమం ప్రారంభించే ముందుగా మీడియా సమావేశం నిర్వహించి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విధి విధానాలను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ "మా నమ్మకం నువ్వే జగన్" అన్నది ప్రజల నినాదంగా నినాదంగా మారుమోగుతోంది అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 3 వేళ మంది పార్టీ సైనికులు 14 రోజుల్లో (ఏప్రిల్ 7 నుంచి 20 వరకు) 75 వేళ కుటుంబాలను నేరుగా కలుస్తారు అనిఅదే రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది పార్టీ సైనికులు 14 రోజుల్లో (ఏప్రిల్ 7 నుంచి 20 వరకు) 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలుస్తారు అని తెలిపారు.రాష్ట్రంలో కోటి 60 లక్షల కుటుంబాలను కలిసే గొప్ప కార్యక్రమం'జగనన్నే మా భవిష్యత్తు' పేరిట మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలిసే భారీ కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టడం జరుగుతుంది అన్నారు. అధికారంలో ఉన్న పార్టీగా, వైఎస్ఆర్‌సీపీ పదాతిదళం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో మమేకమయ్యే భారీ సర్వే కార్యక్రమంగా దీన్ని చూడాలి అన్నారు. ఈరోజు నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం మొదలై ఈనెల 20 వరకు కొనసాగుతోంది అనిప్రతీ ఇంటి గడపకు ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైనికులుగా మాపార్టీ పదాతిదళంగా, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసి ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తారు అని తెలిపారు. గృహసారథులు ఇంటింటికీ వెళ్తారు అని వారిని సచివాలయ కన్వీనర్లు కోఆర్డినేట్ చేస్తారు అన్నారు.దాదాపు 7 లక్షల మంది గృహసారథులు రాష్ట్రంలోని 1 కోటి 60 లక్షల ఇళ్లను ఈ 14 రోజుల్లో(ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 20) సందర్శిస్తారు అని దాదాపు 5కోట్ల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలిసి 'మమ్మల్ని మా జగనన్న పంపారు, మీతో మాట్లాడి.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై, ప్రభుత్వ పనితీరుపై మీ అభిప్రాయాల్ని తెలుసుకునేందుకు వచ్చాం..' అని చెబుతారు అన్నారు. ఈ విధంగా మా పార్టీ పదాతిదళం కలిసే వారిలో అన్ని కులాలు, మతాలకు చెందిన వారితోపాటు రాజకీయంగా భిన్నాభిప్రాయాలు కలిగిన కుటుంబాలు కూడా ఉంటాయి అని తెలిపారు. అధికారంలో ఉన్న ఒక పార్టీ తరఫున అన్ని ఇళ్లకు నేరుగా మా సైనికులు వెళ్తారు. ఒక ఇంటికి వెళ్లినప్పుడు 'మీకు మా ప్రభుత్వం ద్వారా ఏమేమి అందాయి..? గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ఏం గమనించారు..? ' అని అడిగే సాహసోపేతమైన కార్యక్రమం ఇది అని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి మెసేజ్‌ను ఇంటింటికీ వినిపించి.. ప్రజల నుంచి వచ్చే మెసేజ్‌ను స్వీకరించి.. వారి మద్ధతుకోరి.. వారి మద్ధతు తీసుకుని మరో ఇంటికి వెళ్తారు అని కార్యక్రమం గురించి వివరించారు. మా ప్రభుత్వంలో వాక్ ది టాక్ అన్న విధంగాఇంతటి సాహసో పేతమైన భారీ కార్యక్రమాన్ని ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వమే.. వైఎస్ఆర్‌సీపీ పార్టీనే ఎలా చేయగలుగుతుందంటే, 'వాక్ ది టాక్' అన్నట్లు స్వాతంత్ర్యానంతరం ఎక్కడాలేని విధంగా కులమతాలకు అతీతంగా పూర్తి పారదర్శకంగా..."మనం ఏదైతే మాట్లాడతామో.. దాన్నే ఆచరించాలనే" సిద్ధాంతంతో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ముందుకెళ్తుందని గర్వంగా చెబుతున్నాం అన్నారు. ఎక్కడా ఒక్క రూపాయి లంచం లేకుండా అర్హత ప్రమాణాల్లో పేదలను ఎక్కువగా చేరుస్తూ వారి సాధికారత దిశగా సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమది అని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే 6వ వార్డు నవిరి కాలనీలో పార్వతీపురం మండలం, వెంకంపేట గ్రామాలలో డోర్ టు డోర్ వెళ్లి క్రింది విధంగా కార్యక్రమం చేపట్టడం జరిగినది.

కార్యక్రమంలో చేపట్టిన ముఖ్యాంశాలు ఏమనగా:లి1. గత టి డి పి ప్రభుత్వానికి.. ప్రస్తుత %హ=ఞా% పాలనను పోల్చి చెప్పే కరపత్రాలును చదివి ప్రజలకు అందించడం జరిగింది.

2. ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలు అడిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని నమోదు చేయడం జరిగినది.

3. మద్దతు తెలిపిన వారికి డోర్ మరియు మొబైల్ స్టిక్కర్లు వారి అనుమతితో అంటించడం జరిగింది.

4. అలానే వారి అనుమతితో 82960 82960 నంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరగా ప్రజలు ఇవ్వడం జరిగింది.సంతృప్తి చెందితేనే.. ఆశీర్వదించండి..' అని ఎమ్మెల్యే ప్రతీ ఇంటి వద్ద అడగటం జరిగినది.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల సభల్లో చెబుతున్నట్లుగా 'నాలుగేళ్లుగా, వచ్చే ఏడాదిలోనూ మా ప్రభుత్వం ద్వారా ప్రయోజనం నేరుగా మీ ఇంటి సభ్యులకు అందిందంటేనే.. మన ప్రభుత్వం పట్ల పూర్తిగా విశ్వసిస్తే.. మరోమారు ఆశీర్వదించండి..' అని ధైర్యంగా, దమ్ముగా అనగలిగారంటే అందుకు కారణాలున్నాయి అన్నారు. ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్న నేపథ్యంలో అందుకు అతీతంగా మన రాష్ట్ర ప్రభుత్వం పంటి బిగువున పేదవాడి సంక్షేమం, భవిష్యత్తు గురించి ఆలోచిస్తోంది అన్నారు. ఏదైతే వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం అందిస్తుందో.. దాన్నే సంక్షేమ క్యాలెండర్‌గా ఇటీవల అసెంబ్లీలో కూడా సీఎం ప్రకటించారు అన్నారు. ఇన్నాళ్లూ అన్నిరకాలుగా వెనుకబడి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు చేయూతను అందించి పైకి తీసుకురావడంలో, మరీ ముఖ్యంగా మహిళల్ని అన్నిరంగాల్లో ముందుంచే కార్యక్రమాలు చేపట్టంలో మా పార్టీ నిర్మాణాత్మకంగా, బాధ్యతగా వ్యవహరించింది. సమాజంలోని అన్ని వర్గాల మధ్య అసమనానతలు తొలిగి, సమానత్వం వచ్చేలా, విజయవంతంగా సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేసి.. వాటి ఫలాల్ని చూస్తున్న క్రమంలోనే ఈరోజు ప్రజలతో మమేకమై వారి అభిప్రాయం తెలుసుకునే భారీ కార్యక్రమమే 'జగనన్నే మా భవిష్యత్తు' అని ఎమ్మెల్యే ప్రజలకు వివరించడం జరిగింది.

**ప్రజామద్ధతు సర్వేతో...**

ప్రస్తుతం జరిగే 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? లేదా..? అని మేము ఎలాగైతే అడుగుతున్నామో.. అదేవిధంగా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో కూడా..'ప్రజామద్ధతు పుస్తకం' పేరిట ఐదు ప్రశ్నలతో ప్రజలతో మా గృహసారథులు మాట్లాడటం జరుగుతుంది అని, తద్వారా ఆయా కుటుంబాల మద్ధతును కూడగట్టే ప్రయత్నం చేస్తారు అని తెలిపారు. తక్కువ సమయంలో మా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్ళి, ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీకు ఏఏ పథకాలు అందుతున్నాయి..? గతంలో ఇలా ఉందా..? మా ప్రభుత్వంపై మీ అభిప్రాయమేంటి..? అనే ప్రశ్నలతో వారి సంతృప్తి స్థాయిని తెలుసు కుంటున్నాము అన్నారు. సంబంధంలేని రాజకీయాల జోలికి వెళ్లకుండా.. ఎవరికి వారు తమ కుటుంబాల గురించి మాత్రమే చెబుతారు. ప్రజలిచ్చే సమాధానాల్లోనే జగన్‌మోహన్‌రెడ్డి గారికి వారి మద్ధతు వ్యక్తమౌతుంది అన్నారు.

**8296082960 నెంబర్‌కు మిస్డ్‌కాల్‌తో...**


గృహసారథులు ఇంటింటికి తిరిగి ప్రజామద్ధతు పుస్తకం ద్వారా సర్వే జరిపి, వెంటనే వారికి ఒక కౌంటర్ ఫయిల్ రసీదును అందజేస్తారు అని అందులో 82960 82960 అనే నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వడం ద్వారా ఒక నిముషం వ్యవధిలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఐవీఆర్ఎస్ వాయిస్‌తో మాకు మద్ధతు ప్రకటించినందుకు మీకు కృతజ్ఞతలు చెబుతూ మెసేజ్ మిస్డ్‌కాల్ ఇచ్చిన మొబైల్‌కు అందుతుంది అని తెలిపారు.మద్ధతిచ్చిన వారి ఇంటి గడపకు స్టిక్కర్...'జగనన్నే మా నమ్మకం' అంటూ ఆయన పాలన పట్ల పూర్తి విశ్వసనీయత చూపి, వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికి మద్ధతు తెలిపిన కుటుంబానికి అభ్యంతరం లేనియెడల ఒక స్టిక్కర్‌ను అందజేసి వారు వారి ఇంటి తలుపు లేదా గడపకు అంటించడం జరుగుతుంది అని అలానే మొబైల్‌కు అంటించుకునే స్టిక్కర్‌ను కూడా ఇస్తారు అని తెలిపారు. ఇవన్నీ స్వచ్ఛంధంగా వారి ఇష్టానుసారంగానే వాటిని అందజేస్తారు అని తెలిపారు.ఎల్లో విషప్రచారాలకు చెంపపెట్టుగా మేమేదో ఇతర పార్టీలు మాదిరిగా టెలిఫోన్ సర్వేలతో మాకు మేం చంకలు గుద్దుకునే కార్యక్రమంగా 'జగనన్నే మా భవిష్యత్తు' ను జరుప దలుచుకోలేదు అన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు నేరుగా ప్రజలను కలిసి.. గతానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడాను చెబుతూ... శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వాన్ని ఎందుకు కోరుకోవాలో.. వారి భావితరాల భవిష్యత్తుకు వైఎస్ఆర్‌సీపీకి అధికారం ఆవశ్యకతను వివరిస్తున్నారు అని, ప్రతిపక్షాలను భుజానకెత్తుకున్న ఎల్లోమీడియానో, సోషల్‌మీడియానో అర్జెంట్‌గా చంద్రబాబును గద్దె మీద ఎలా కూర్చొబెట్టాలనే విషప్రచారాలకు చెంపపెట్టుగా మా వైఎస్ఆర్‌సీపీ ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్వతిపురం పురపాలక సంఘం మరియు రూరల్ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి వైస్ చైర్మన్ గున్నేశ్వరరావు పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, అలానే పార్వతీపురం మండలం జడ్పిటిసి బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభరాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మ రమేష్, జేసిఎస్స్ కన్వీనర్ బంకపల్లి వాసుదేవరావు, వైసీపీ సీనియర్ నాయకులు, సచివాలయంల కన్వీనర్లు, గృహ సారధులు, కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూదిదోమ ప్రమాదకరం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పంటలను నాశనం చేసే సూది దోమ ప్రమాదకరమని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వ్యవసాయ విభాగం విద్యార్థులు అన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ, కురుపాం, పార్వతీపురం ప్రాంతాల్లో ని పలు గ్రామాలలో ఆ యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ విద్యార్థులుకె.అభినవ్, డి.లక్ష్మణ్ మోనీష్, ఎస్ .వంశీ కృష్ణ తదితరులు రైతులకు సూది దోమ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్సపీరియన్స్ (రావేప్) కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం గైడ్ అశోక్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు రైతుల పొలాల్లో పర్యటించి రైతులకు పలు శత్రు, మిత్ర కీటకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. దీనిలో భాగంగా పంటను ఆశించి ఆకులను తిని దిగుబడి తగ్గించే సూది దోమ పై రైతులకు అవగాహన కల్పించారు.వాటిని నిరోదించడానికి తగు సూచనలతో పాటు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పంటల నాశనం చేసే పురుగులో ఇది చాలా ప్రమాదమైన పురుగని, వాటికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.

# జనసేన పార్టీ కార్యకర్తకు సహాయం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం కన్నంపేట గ్రామ జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త మేడిశెట్టి గణేష్ కు యాక్సిడెంట్ వలన తీవ్ర గాయాలు అవుటచే వారి వైద్య చికిత్స నిమిత్తం జనసేన పార్టీ కార్యకర్త కు అండగా నిలిచింది. పార్టీ తరఫున పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పంపిన 46 వేల 700 రూపాయల చెక్కును ఈరోజు జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పీవిఎస్ఎన్ రాజు చేతులు మీదుగా మేడిశెట్టి గణేష్ కు అందజేయట జరిగింది.

ఈ కార్యక్రమంలో రావికమతం మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, ప్రధాన కార్యదర్శి, లొట్ల శివ, రోలుగుంట మండల పార్టీ అధ్యక్షులు బలిజ మహారాజు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9 వ వార్డు లో జగనన్నే మా భవిష్యత్తు ప్రారంభం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డు, జోడుగుళ్ల పాలెం లో జగనన్న మా భవిష్యత్తు- మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల , 9వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో నడుచుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** క్రైస్తవులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన గుడ్ ఫ్రైడే వేడుకలలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. అనకాపల్లిలోని ఆర్సీఎం చర్చిలో శుక్రవారం జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ గారిని జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబెర్ జోసెఫ్ గారు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించటం జరిగినది.ప్రభువు ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్దదైనది క్రైస్తవ మతం అని అన్నారు. క్రీస్తు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుని, ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రజలు నడుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రపంచమంతా సుఖశాంతులతో ఉండాలని అమర్నాథ్ ఆకాంక్షించారు.

# బోయ/వాల్మీకి, బెంతు ఒరియా కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బోయ/వాల్మీకి, బెంతు ఒరియా లను గిరిజన తెగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పలువురు ఆదివాసీ/గిరిజన ,రైతు, రైతుకూలీ, వ్యవసాయ కార్మిక, వామపక్షాల నాయకులు డిమాండ్ చేసారు.

ఈమేరకు పార్వతీపురం లోని గిరిజన సామాజిక భవనంలో జిల్లా సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సు కు అద్యక్ష వర్గం గా కద్రక వెంకట స్వామి, జన్ని ముత్యాలు, పాలక రంజిత్ కుమార్ లు వ్యవహరించారు.గిరిజన సంక్షేమ సంఘం కార్యదర్శి తాడంగి సాయిబాబు, గిరిజన ఐక్య వేదిక నాయకులు బిడ్డిక తమ్మయ్య ,అఖిల భారత రైతుకూలీసంఘం నాయకులు బొత్స నర్సింగరావు, గిరిజన సంఘం నాయకులు కద్రక రామాస్వామి, రైతుకూలీసంఘం సంఘం(ఆంధ్రప్రదేశ్)ఊయక ముత్యాలు, పి.శ్రీనునాయుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు ,లిబరేషన్ నాయకులు సంగం తదితరులు మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటం ద్వారా ఐటీడీఏ లు ,జీ సీ.సీ ,1/70 జీవో 3 లాంటివి సాధించుకొన్నామని ,అదే పోరాట స్పూర్తితో ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం వైసీపీ, తెలుగుదేశం పార్టీలు కేంద్ర బీజేపీ ప్రభుత్వం తో కుమ్మక్కై గిరిజన/ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని అన్నారు. అడవుల నుండి ఆదివాసీలను దూరం చేసి అడవుల్లో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థల కు అప్పజెప్పే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.గిరిజన జేఏసీ నాయకుల పై నిర్బంధం, అరెస్టు లను సదస్సు తీవ్రంగా ఖండించింది. గిరిజన జేఏసీ పోరాటాలకు సంఘీభావం ప్రకటించింది.

గిరిజన ప్రజలకు నష్టం చేసే అసెంబ్లీ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని అందరూ కలిసి వచ్చే అన్ని శక్తులను కలుపుకుని ముందుకు సాగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన జేఏసీ నాయకత్వం తో సంప్రదింపులు జరిపి ఐక్యంగా పోరాటాన్ని ముందుకు తీసుకుపోవాలని నేతలు పిలుపునిచ్చారు.ఇంకా ఈకార్యక్రమంలో నాయకులు సీహెచ్ గణేష్, ఊయక గంగరాజు, ఉర్లక నాగార్జున, చందు ,జనార్దన్, మహేష్, సోమేశ్, బాస్కర్రావు , విశ్వేశ్వరరావు ,రాయల సీతయ్య వందలాది మంది ఆదివాసీలు, మహిళలు పాల్గొన్నారు.

# సర్వే రాళ్ళు ఏర్పాటు పరిశీలన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రీ సర్వే పూర్తయిన గ్రామాలలో సర్వే రాళ్ళు ఏర్పాటు పనులు వెంటనే చేపట్టాలని మండల అధికారులను రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత ఆదేశించారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సర్వే రాళ్ళు ఏర్పాటు చేయడంలో భాగంగా చిన్నబొండపల్లి గ్రామంలో రెవిన్యూ డివిజనల్ అధికారి తనిఖీ చేశారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో మే 15 నాటికి సర్వే రాళ్ళు ఏర్పాటు పూర్తిచేయాలని ఆమె తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఆమె చెప్పారు. పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ లో సకాలంలో సర్వే రాళ్ళు ఏర్పాటుకు అన్ని చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయగీతం రచయిత బంకించంద్ర చటర్జీ వర్ధంతి (ఏప్రిల్ 8)



బంకించంద్ర చటర్జీ దేశంలోని గొప్ప కవులు, నవలా రచయితలలో ఒకరు. మన జాతీయ గీతం వందేమాతరం రచించింది వీరే. ఈయన 1838 జూన్ 27 న బెంగాల్ లో, 24 పరగనాల జిల్లా కంతరపార గ్రామంలో జన్మించారు. తండ్రి జాదవ్ చంద్ర చటర్జీ డిప్యూటీ కలెక్టర్ గా ఉండేవారు. విద్యార్థి దశలోనే వీరు పుస్తక ప్రియులు, సంస్కృత భాషపై మక్కువ కలిగియుండేవారు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బి ఎ పట్టా అందుకున్నారు. డెప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు( 1859-91) స్వీకరించారు. ఈయన నవలా రచన అంగుళం లో ప్రారంభించిన భార్య ప్రోత్సాహం తో మాతృ భాషలో రాశారు. ఈయన రచయితగా బెంగాలీ రచనలు చేసేందుకు సంస్కృత భాషా పరిజ్ఞానం ఎంతగానో ఉపకరించింది. వీరి తొలి నవల దుర్గే శ్ నందిని 1865 లో వెలువడింది. కపాల కుండల, మృణాళిని,విష్బిక్ష, చంద్రశేఖర్, రజని,రాజసింహ,దేవి చౌధురాణి మొదలగునవి ఈయన రచనలలో కొన్ని. వీరు 1882 లో రచించిన ఆనంద మఠం నవలలో ఉన్న వందేమాతరం గీతం నేటి భారత జాతీయ గేయమైంది. వీరు మంచి కథకులు కావడంతో మంచి నవలా రచయితగా విశ్వవిఖ్యాతిగాంచారు. ఈయన తన రచనల ద్వారా రాజకీయ పరిష్కారాలు సామాజిక సంబంధాలు తులనాత్మక సాహిత్యం, శాస్త్ర విజ్ఞాన వంటి అనేక విషయాలపై తన అభిప్రాయాలను తెలియచేశారు. యువతరాన్ని అవి ప్రభావితం చేశాయి. ఆయన మొత్తం ఒక పదిహేను నవలలు రాశారు. 'వంగ దర్శన్' అనే పత్రికను స్థాపించారు. వివిధ భాషలలో వీరి రచనలు అనువాదం జరిగాయి. జీవిత చరమ దశలో ఒక వేదాంతి గా మారిపోయారు. వీరు 1894 ఏప్రిల్ 8 న కన్నుమూశారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్,**
**పైడిమెట్ట. 9490833108**

విశాఖ సమాచారమ్

శనివారం 08-04-2023

# అలిపిరి

కొండ క్రింద ఉన్న ఈ "అలిపిరి" కి ఆ పేరు ఎలా వచ్చిందో మనలో చాలామందికి తెలియదు.

అసలు " అలిపిరి " అనే పేరే ఒక విచిత్రమైన పేరు లాగా ఉంది కదా ... ? మన తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం ఇలా ఏ భాషలోనూ ఈ " అలిపిరి " అనే పదం లేదు.

అయితే, " అలిపిరి " అనే ఈ పదం ఎలా పుట్టింది ... ? దీని వెనుక చరిత్ర ఏమిటి ... ?

అనే విషయం మన చరిత్రని నిశితంగా గమనించినట్లయితే ఆశ్చర్యకరమైన యదార్థ సంఘటలను గురించి మనం తెలుసుకోవచ్చు.

పూర్వం ఐదు వందల సంవత్సరాల క్రితం," తిరుపతి " నగరం ఇప్పటిలాగా లేదు.

ఇప్పుడు " అలిపిరి " అని పిలుస్తున్న ప్రాంతానికి- "అలిపిరి" అన్న పేరు కూడా లేదు.

అది ( 1656 - 1668 ) ప్రాంతం .

ఢిల్లీలో మొఘల్ చక్రవర్తులు పాలిస్తున్న సమయం. శ్రీ కృష్ణ దేవరాయల అనంతరం జరిగిన " రాక్షసి తంగడి & తళ్ళికోట " మొ ఎఎ యుద్ధాల తర్వాత, విజయనగరం రాజుల ప్రాబల్యం తగ్గింది. అప్పుడు నిజాం నవాబు రాయల సీమ ప్రాంతాన్ని ఆక్రమించాడు.

ఆ సమయంలో హిందువులను, హిందూ సానుభూతిపరులను, సాధుసంతులను చాలా దారుణంగా హింసించారు.

పదిహేడో శతాబ్దం చివరిలో ఢిల్లీ ఆదేశాల మేరకు, హైదరాబాద్ నిజాం ప్రభుత్వం ఫర్మానా ( ఆర్డర్ ) మేరకు సుల్తాన్ అబ్దుల్లా - కుతుబ్ షా & వజీర్ల సైన్యం, " ఆలీ " అనే అత్యంత కరడుగట్టిన మహమ్మదీయుని నేతృత్వంలో, కడప, కర్నూలు, నెల్లూరులలో దారుణంగా దాడులు చేసి దేవాలయాలను ధ్వంసం చేసారు. ఆ తరువాత " ఆలీ " సైన్యం తిరుపతికి చేరుకుంది.

అప్పుడు, తిరుపతి చిన్న గ్రామం.

ఇప్పుడు " మంచినీళ్ళ కుంట " అని చెప్పుకుంటున్న " నరసింహ తీర్థమే " అప్పటి తిరుపతి గ్రామం.

ఇక్కడ ఒక నరసింహ స్వామి మందిరం ఉంది, దానికి ప్రజలు నిత్యం ధూప, దీప, నైవేద్యాలు సమర్పిస్తుండేవారు. చరిత్ర తెలిసిన పెద్దవారు ఇప్పటికీ దీనిని " నరసింహ తీర్థం రోడ్ " అనే పిలుస్తారు.

ఆలీని తిరుపతికి పైకి దండయాత్రకు పంపించటానికి మూల కారణాలు రెండు :

ఒకటి : శ్రీ వేంకటేశ్వర స్వామి వారు అత్యంత శక్తివంతమైన దేవుడు అనీ & తిరుమల లాంటి దివ్య క్షేత్రం ఇంకొకటి లేదు, భవిష్యత్తులో ఉండబోదు అనే వైభవమ్ విశ్వాసం భారత దేశం నేల నాలుగు చెరలా ఉండడం వలన, ఈ దేవాలయం పై దాడి చేసి స్వామి వారి స్వరూపాన్ని పెకలించి కొండపై నుంచి తొలగించేస్తే, హిందువుల దేవుడు బలహీనుడనీ తద్వారా, ప్రజలందరూ " అల్లా " యే గొప్ప దేవుడని భావించి, " ఇస్లాం " మతాన్ని విధిలేక స్వీకరిస్తారని వారి పిచ్చి ఆలోచన.

రెండోది : శ్రీ కృష్ణ దేవరాయలు, భక్తితో స్వామి వారికి సమర్పించుకున్న విలువ కట్టలేనన్ని వజ్రాలు, వైఢూర్యాలు, కనక పుష్యరాగాలు, కెంపులూ & అపారమయిన బంగారం దోచుకెళ్ళి వాళ్ళ ఖజానా నింపుకుందామని.

అయితే అప్పటి తిరుపతి గ్రామస్తులు, " ఆలీ " ( కమాండర్ ఇన్ చీఫ్ ) ని సమీపించి నీక్కావలసింది బంగారమే కదా ! మా తిరుపతి గ్రామంలో ఉన్న స్త్రీ & పురుషుల వద్ద వున్న బంగారం అంతా ఇచ్చేస్తాం, దానితో తృప్తిపడి వెనక్కి వెళ్ళిపో, కానీ మా స్వామి వారి జోలికి రావద్దు, ఆయన మా ప్రాణం కన్నా కూడా ఎక్కువ అని విన్నవించుకున్నారు.

దానికి ఆలీ అంగీకరించినట్లు నటించి వాళ్ళు స్వచ్ఛందంగా ఇచ్చిన బంగారం, ఆభరణాలు తీసుకుని, మీరు చెప్పింది బాగానే ఉంది కానీ, ఈ దేవాలయాన్ని దోచుకుని ధ్వంసం చెయ్యకపోతే నిజాం నవాబూ & ఢిల్లీ సుల్తాను నా తల తీసేస్తారు కాబట్టి, తప్పదు అని తన అపార బలగాలతో ముందుకు కదిలాడు.

సరిగ్గా ఇప్పుడు " అలిపిరి " అని పిలవబడుతున్న ప్రాంతాన్ని చేరుకోగానే, శ్రీ ఆది వరాహ స్వామి అవతారమైన శ్రీవారు వరాహ రూపంలో వచ్చి నిలువరించారు.

మొదట కొంచెం బెదిరినా కూడా ముందుకు కదిలాడు. అంతే హఠాత్తుగా ఎవరి ప్రమేయమూ లేకుండా అతని రెండు కళ్ళూ పోయాయి, దృష్టి పోవడంతో దిక్కులేని స్థితిలో ఎంతో విలపించాడు.

అప్పుడు , శ్రీ స్వామి వారి " అమృత వాణి " వాడికి వినబడింది, దైవం పైనే దాడికి సిద్ధపడ్డావా ? ఎంత ధైర్యం ... ? అని. అప్పుడు ఆలీ బిగ్గరగా రోదిస్తూ ... క్షమాభిక్ష అడిగి, నేత్ర దానం చెయ్యమని వేడుకున్నాడు.

అప్పుడు దయార్ద్రచిత్తుడయిన స్వామి వారు, నీవు వెనుదిరిగి వెళ్ళిపో, నీకు దృష్టి వస్తుందని ఆదేశించారు.

దానితో ఏమీ సాధించకుండానే రిక్త హస్తాలతో వెనుదిరిగాడు "ఆలీ".

ఉర్దూ లేక హిందీ భాషలో " ఫిర్ నా " అంటే వెనక్కి మళ్ళడం, " ఫిరే ' అంటే వెనక్కి మళ్ళాడు అని అర్థం.

ఎప్పుడు, ఎక్కడా ఓటమెరుగని పరమ ఆ దుర్మార్గుడైన ఆలీ వెనుతిరిగిన వెంటనే ఈ విషయం తెలుసుకున్న అందరూ " ఆలీ ఫిరే, ఆలీ ఫిరే " అని చెప్పుకునేవారు.

కొన్ని సంస్థానాలకి సంబంధించిన గ్రామాలలో అయితే తిరుపతి ఆలయం మీదకు దండయాత్రకు వెళ్లిన ఆలీ తిరుపతిలోని ఒక ప్రదేశం నుంచి ముందుకెళ్లలేక వెనుదిరిగాడు " ఆలీ ఫిరే ",

"ఆలీ ఫిరే" అని సూచిస్తూ ... చాటింపులు సైతం వేయించారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తీసుకువచ్చిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని అనకాపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలోని మూడవ సచివాలయ పరిధి గుండాల వీధిలో అట్టహాసంగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. సచివాలయం వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగనన్న భవిష్యత్తు కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా కోటి 60 లక్షల కుటుంబాలను సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వ్యక్తిగతంగా కలుసుకొని వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేయనున్నారని ఆయన చెప్పారు. అలాగే గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని కూడా ప్రజలకు వివరించే బాధ్యత వారు తీసుకుంటారని అమర్నాథ్ చెప్పారు. అలాగే రానున్న కాలంలో జగన్మోహన్ రెడ్డిపై వారి నమ్మకం ఎలా ఉండబోతుంది అన్నది తెలుసుకుంటారని ఆయన వివరించారు. వీటికి సంబంధించి ప్రత్యేకించి మద్దతు పుస్తకం రూపొందించింది. ఇందులో ఐదు ప్రశ్నలు ఉంటాయి.

1. ఇంతకుముందు పాలనతో పోల్చుకుంటే జగనన్న పరిపాలనలో మీకు, మీ కుటుంబానికి మంచి జరిగిందా?

2. మన రాష్ట్రంలో ప్రతి ప్రాంతానికి ప్రతి సామాజిక వర్గానికి ప్రతి కుటుంబానికి గతంలో కంటే జగనన్న పారాల్లో ఎక్కువ మంచి జరిగిందా?

3. గత ప్రభుత్వంలో కన్నా జగనన్న ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పించన్, అమ్మఒడి, ఆసరా, చేయుట వంటి అనేక పథకాలు డబ్బును నేరుగా మీ ఎకౌంట్లోకి వేయడం,లేదా వాలంటీర్లు వ్యవస్థ ద్వారా నేరుగా మీ చేతికి అందించడం బాగుందా?

4. నేడు మన జగనన్న పాలనలో అమలు చేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అనుకుంటున్నారా?

5. జగనన్న పాలనలో అమలవుతున్న ఈ సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగించడానికి మీరు జగనన్న పై నమ్మకం ఉంచి మద్దతు ఇస్తారా?ఈ ఐదు ప్రశ్నలకు సంబంధించి సమాధానాలను కన్వీనర్లు, గృహ సారథులు పథకాల లబ్ధిదారుల నుంచి రాబట్టవలసి ఉంటుంది.ఈ పథకాన్ని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్ మద్దతు పుస్తకాన్ని తన వెంట తీసుకుని ఇంటింటికి వెళ్లారు. ఆయా ఇళ్లలో ఇంటి యజమానుల వద్ద కూర్చుని సమస్యలు ఓపికగా విని, మద్దతు పుస్తకంలోని వివరాలను పూర్తి చేశారు. చాలామంది జగన్మోహన్ రెడ్డి పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పథకాలు భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని వారి



ఆకాంక్షించారు. కుటుంబ యజమాని అనుమతితో 'మా నమ్మకం నువ్వే జగన్'అనే స్టిక్కర్ ను మంత్రి అమర్నాథ్ ఆయా ఇళ్ల గోడలకు అతికించారు. స్థానిక సమస్యలను కూడా ఆయన తెలుసుకొని వాటి పరిష్కారానికి వెంటనే అధికారులను ఆదేశించారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమానికి విల్లూరి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఈ రాష్ట్ర పార్టీ కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బీసెట్టి వరాహ సత్యవతి, పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జడ్పీటీసీ శ్రీధర్ రాజు, ఎంపీపీలు గొర్లి సూరిబాబు, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్యకుమారి, సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, వైస్ సర్పంచ్ చిన్నా, పంచదార్ల కన్నా రావు, వద్దాది భారతి అశోక్, పన్నీరు వెంకట లక్ష్మి, ఆడారి సూరిబాబు, పి. కోటేశ్వరరావు, కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, పలక యశోద రవి, మనసాల కిషోర్, జాజుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# "ఫ్యామిలీ డాక్టర్" తో ఇంటి వద్దకే వైద్యం



**అనకాపల్లి/కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):** ఫ్యామిలీ డాక్టర్ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికి నిత్యం ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో ఆయన 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ వెల్నెస్ సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు ఊహించడానికి కూడా లేని వైద్యాన్ని ఆరోగ్యశ్రీ కార్యక్రమంతో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అందరికీ అందుబాటులోనికి తీసుకువచ్చారన్నారు. వారి కుమారుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతకుమించి ప్రతి పేద కుటుంబానికి డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అమలులోనికి తీసుకువచ్చినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వ్యాధిని గుర్తించడం దానిని తగ్గించేందుకు వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పీహెచ్సీ లో ఉన్న ఇద్దరు డాక్టర్లు ఒకరు ఓపిలో, మరొకరు కేటాయించిన గ్రామానికి వెళ్లి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు , తగిన వైద్యం అందించడంతో పాటు ప్రతివారం ఆరోగ్యాన్ని పరీక్షిస్తారన్నారు. ముందు రోజు ఏఎన్ఎం , ఆశా సిబ్బంది సమాచారం ఇచ్చి రోగులను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యా , ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రతి గ్రామాలలో డాక్టరు వైయస్సార్ ఆరోగ్య హెల్త్ క్లినిక్ లు నిర్మించడం జరిగిందన్నారు. పీహెచ్సీలు అన్ని వాడుకలోకి తీసుకురావడం 108 , 104 వాహనాలను బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ అమలు చేయడంతో పాటు ఆరోగ్య ఆసరా కూడా అందించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండే విధంగా అవసరమైన వారిని గుర్తించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఎంతో మేలుచేస్తుందన్నారు. మండలానికి రెండు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ఇద్దరు డాక్టర్ల తో పాటు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**దివ్యాంగుల సమస్య పరిష్కారం**

మండలానికి చెందిన జి. రమణమ్మ నరాల బలహీనతతో బాధపడుతున్నారు, ఈ సమస్యను గుర్తించిన జెడ్పీటీసీ అనురాధ తండ్రి ఉపముఖ్యమంత్రి సమక్షంలో సదరు రమణమ్మ సమస్యను జిల్లా కలెక్టరు రవి పటాన్ కు తెలుపగా అయన సమస్య పరిష్కారానికి విద్యాధికారులకు ఆదేశించారు.

**చౌడువాడ అరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం, కలెక్టర్**

ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం అనంతరం చౌడువాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తో కలిసి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సిబ్బంది కలెక్టర్ ను కోరగా ఆయన స్పందించి దానికి కావాల్సిన అత్యవసర వైద్య సేవల పరికరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడటం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య శాఖ అధికారి జ్యోతి, జడ్పిటిసి అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో యువత భాగస్వామ్యం అవసరం: వి.వి.లక్ష్మీనారాయణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రస్తుత తరుణంలో రాజకీయాల్లోకి అత్యధిక శాతం యువత భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జేడీ ఫౌండేషన్ అధినేత , సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లోకి యువత వచ్చినప్పుడే మరింత మెరుగైన సమాజం ఏర్పడేందుకు దోహదం కలుగుతుందన్నారు. ఇక్కడ పౌరగ్రంథాలయంలో వి డెంటల్ - 2023 పురస్కారాలు ప్రధానం కార్యక్రమంలో వి.వి.లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రతీ ఒక్కరూ ఓటు వేసేందుకు నడుం బిగించాలన్నారు. అటువంటి తరుణంలో ఓటు బ్యాంకు రాజకీయాలు కనుమరుగవుతాయన్నారు. గత ఎన్నికల్లో చూసుకుంటే విశాఖలో 62 శాతం పోలింగ్ జరిగిందని ఇది నూరు శాతం జరగాలన్నారు. అటువంటప్పుడు సామాజిక వర్గాలు, ఓటు బ్యాంకులు, గ్రూపు రాజకీయాలకు ఆస్కారం ఉండదన్నారు. ఎన్నికల సంస్కరణల్లో మరిన్ని మార్పులు తేవాల్సిన అవసరం ఉందన్నారు. తాజాగా కర్నాటకలో 80 ఏళు దాటిన వృద్ధులకు ఓటు ఫ్రం హోమ్ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. అయితే ఒకేరోజు పోలింగ్ కాకుండా రెండు మూడు రోజులు నిర్వహించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అలా నిర్వహించిన తరుణంలో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అంతేకాకుండా అధికారంలో ఉన్న పార్టీకి ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఆయా సంస్కరణలను ఎన్నికల కమిషన్ అమలు చేయగలిగితే మరింత ప్రజాస్వామ్యం ఫరిడివిల్లుతుందన్నారు. నాయకులను మార్చినంత మాత్రాన పెద్దగా ప్రభావం ఉండదని అలా కాకుండా ఎన్నికల నిర్వహణలో భాగంగా సంస్కరణలు మరిన్ని అమలు చేయగలిగితే అప్పుడు ప్రజలే తమకు నచ్చిన నాయకులను ఎన్నుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఎవరైతే నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తారో వారినే అప్పుడు ఎన్నుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు.

ఇందుకు సంబంధించిన సలహాలు, సూచనలు మరికొందరు మేధావులు, నిపుణులతో చర్చించి తమ వంతు బాధ్యతగా ఎన్నికల కమిషన్ కు అందజేస్తామన్నారు.ఇక వివేకానందుడు బోధించిన ప్రకారం సమాజంలో ఎదుటివారి కోసం జీవించేవారే నిజంగా జీవించినట్లు అని అలా కాకుండా ఎవరి స్వార్థం కోసం వారే జీవిస్తే వారు మరణించినట్లేనని కాబట్టి వీలైనంత సేవలు ఇతరులకు అందించాలన్నారు. అంతేకాకుండా అలెగ్జాండర్ కు సంబంధించిన చరిత్ర కథనాన్ని లక్ష్మీనారాయణ విపులంగా వివరించారు. ఆద్యంతం లక్ష్మీనారాయణ చేసిన ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విభిన్న రంగాల్లో సేవలందించిన పలువురు ప్రముఖులను అతిధులు చేతులు మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, వీ డెంటల్ డైరెక్టర్ రమేష్, రాగమాల సంస్థ కార్యదర్శి ఖాన్, గాయకుడు శ్రీనివాసరెడ్డి తదితరులంతా పాల్గొని అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాగమాల సంస్థ నిర్వహించిన సంగీత విభావరి అలరించింది.

# కెమెరా జర్నలిస్టు చిన్న కుటుంబానికి స్కూల్ విద్యార్థుల భరోసా

## లక్ష 1.32 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**సీనియర్ కెమెరా జర్నలిస్టు దివంగత బోనుల చిన్న కుటుంబానికి తోటి "ఎం.సి.హెచ్, ఆర్. పి. పేట స్కూల్ 2002 బ్యాచ్ విద్యార్థులు " లక్ష 1.32వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఒకటో తరగతి నుండి నేటి వరకు కలిసి ఉండి ఒకరికి కష్టం వచ్చినప్పుడు ఆదుకుంటూ ఎం సి హెచ్ పేట 2002 బ్యాచ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల అకాల మృతి చెందిన మెట్రో టీవీ కెమెరామెన్ చిన్న కుమారుడు కు ఫిక్స్ డిపాజిట్ చేస్తూ లక్ష ఐదు వేల రూపాయలను మినహా 25వేల రూపాయల నగదు ను నేరుగా చిన్న వాళ్ల అమ్మకు అందజేయడం జరిగిందనీ స్నేహితులు తెలిపారు. ఇటీవల కంచరపాలెం లో ఉన్న "ఆర్.పి పేట ఎం సి హెచ్ స్కూలు" విద్యార్థుల 2002 బ్యాచ్ ఆత్మీయ కలయికలో ఉపాధ్యాయులకు ఎంతో ఘన సత్కారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న చిన్న అకాల మరణంతో భౌతికంగా దూరం కావడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న కుమారుడుకు, భార్య, అమ్మకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# సబ్ జైల్లో ఖైదీలకు పండ్లు తువాళ్లు పంపిణీ చేసిన గోల్డ్ వాసు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం స్థానిక సబ్ జైల్లో ఖైదీలకు పట్టణంలోని జ్యువలరీ గోల్డ్ వాష్ పళ్ళు టవల్స్ డ్రింక్ బాటిల్ పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర ఇంచార్జ్ మళ్ళ సురేంద్ర చేతుల మీదుగా పంపిణీ జరిగింది ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ చరిత్ర ప్రకారం ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజునే సిలువ వేయబడ్డారు, అందుకే ఈ రోజున సంతాపంగా గుర్తు చేసుకుంటారు. ఈ రోజున ఒకరినొకరు అభినందించుకోవడానికి బదులుగా, మేము మా సంతాపాన్ని తెలియజేస్తామని చెబుతారు. తప్పు చేసిన వారిని కూడా రక్షించే వ్యక్తి ఏసుక్రీస్తుని తెలియజేశారు కార్యక్రమంలో

జైల్ సూపర్డెంట్ ఎస్ గణేష్ రెడ్డి, స్టాఫ్ వీరన్న బాబు, జగన్నాథరావు, ఉమామహేశ్వరరావు, అపోస్టాలిక్ చర్చ్ పోస్టర్ ఎస్ జే ప్రకాష్, జి ఎల్ చంద్రశేఖర్, గోల్డ్ వాసు, మద్ది దొర, ఎస్. భానుచందర్ (అఖి) చందు, మామిడి శివ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుతో ఆవు మృతి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట లో ఉరుములు తో, భారీ గాలుల మధ్య వర్షం పడింది ఆ సమయంలో వెళ్ళంకి రాజు అనే వ్యక్తి కీ చెందిన 50వేలు విలువ చేసే పాడి ఆవు మృతి చెందింది. రైతు వెళ్ళంకి రాజు జెడ్. కొత్తపట్నం కు వెళ్లే మార్గంలోని పొలాలు లో ఆవు ని మేపుతుండగా సమీపంలో పిడుగు పడటం తో ఆఘాటికి పాడి ఆవు అక్కడికి అక్కడే మృతి చెందింది.ప్రభుత్వం తనని ఆదుకోవాలని రాజు కోరారు.

# ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడడంలో వైసిపి ప్రభుత్వం విఫలం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అనకాపల్లి జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శలు చేశారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశుద్ధమైన మంచినీరు గాని వేడి నీళ్లు త్రాగితే కొంతమేరకు ఉపయోగం ఉంటుందని ప్రస్తుతం అనకాపల్లి పట్టణంలో జీవీఎంసీ సరఫరా చేసే మంచినీరు బురద నీరు వస్తున్నందున రోగాలు పడే పరిస్థితి ఉందని అనకాపల్లి జిల్లా ఏర్పడిన ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవని, మందులు సరఫరా లేదని, రక్త పరీక్షలు, సిటీ స్కాన్ ఐ సి యు హార్ట్ సంబంధించిన వార్డు లేకపోవడం వల్ల జిల్లా ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను అత్యధిక డబ్బులు చెల్లించి ఆచరించవలసి వస్తుందని జిల్లా మంత్రి స్థానిక శాసనసభ్యుడు గుడివాడ అమర్నాథ్ ఉన్నప్పటికీ ప్రయోజనం లేదని, నాలుగు సంవత్సరాలుగా 38 కోట్లతో పరిశుద్ధమైన ఆర్వో వాటర్ సప్లయి చేస్తామని మంత్రి చెప్పడమే కానీ అమలు కావడం లేదని,మంత్రి పదవి ఉన్నదని అమర్నాథ్ అహంకారంతో మాట్లాడడం విమర్శలు చేయడం తప్ప ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు కావలసిన వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని, ఇక రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వైద్య రంగానికి తగినంత నిధులు కేటాయించడం లేదని, ఓట్లు దండుకోవడానికి జనాల ఆకర్షించడానికి కొత్త పథకాలు ప్రవేశ పెట్టడం వాటి అమలకు తగిన నిధులు కేటాయించకుండానే ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ప్రకటించారని ఈ పథకం ద్వారా ప్రజలు ప్రాణాలు కాపాడుతామని జగన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వెంకటరావు విమర్శించారు. ఎప్పటి మాదిరిగానే జగన్ రెడ్డి అబద్ధప్రచారాలతో నాలుగు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం 49 వేల మంది వైద్య సిబ్బంది నియమించామని, 2,875 మంది వైద్యులతో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పడం కేఏ పాల్ మాట్లాడిన తీరులో ఉందని వెంకటరావు ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జిల్లాలో కేజీహెచ్ ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్ పీ.హెచ్.సి లో మందులు కొరత, కుక్క కాటుకి పాము కాటుకి మందులు లేవని, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం చేశారని పేదల అనారోగంతో హాస్పిటల్ కి వెళ్తే ఆరోగ్యశ్రీ డబ్బులు చెల్లించకపోవడం వల్ల రోగులకు వైద్యం అందించడానికి నిరాకరిస్తున్నారని కార్పొరేట్ హాస్పటల్ కు సకాలంలో బిల్లు చెల్లించడం లేదని ఆరోపణలు ఉన్నాయని, దీని మూలంగా పేద ప్రజల నష్టపోతున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తుపరిచారు. జగన్ రెడ్డి ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి మా ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నావని పత్రికా ప్రకటనలో అడ్వర్టైజ్మెంట్ లు తప్ప వాస్తవానికి రాష్ట్ర ఆదాయంలో 6 శాతం నిధులు కేటాయించవలసిందిగా అందుకు తగిన విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని, దీని మూలంగా ప్రజలు ఆరోగ్యం కాపాడడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమ చెందారని వెంకటరావు మండిపడ్డారు.

## గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న బూడి



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** కాశిపురంలోని చర్చిలో జరిగిన గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం) వేడుకలకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ గొర్లే టైటస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఉరుకూటి అప్పారావు, పార్టీ ప్రెసిడెంట్ బూరె బాబురావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జడ్పిటిసి కర్రీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని ఇవ్వండి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ పరిధిలో జీలుగులోవ గ్రామంలో 8 కుటుంబాలు పి టి జి కోందు తెగ చెందినటువంటి ఆదివాసి గిరిజనులను మా గ్రామానికి నాలుగు సార్లు ఆర్డిఓ,ఎమ్మార్వోలు,అధికారులు అందరూ వచ్చారు. ప్రతి సందర్భంలోనే మాకు ఉపాధి పథకం ఇవ్వండి అని అధికారులు వేడుకోవటం జరిగిందని మాకు జాబ్ కార్డులు వచ్చాయని చెప్పారు కానీ ఉపాధి హామీ పథకం పని మాత్రం ఇవ్వలేదు,మేము సొంతంగా ఒక కిలోమీటర్ రోడ్డు నిర్మాణం చేసుకున్నాము. 15 రోజులు కష్టపడ్డాము 20 మంది పని చేసాము, నేటికీ ఒక అధికారి కూడా మా గ్రామం సందర్శించలేదు మాకు ఉపాధి పని లేక ఉన్న జీడి తోటలో వర్షాలకి దెబ్బతిని నష్టపోయాయన్నారు మా చేతికి ఆదాయం లేదు,మా పిల్లలకు వైద్యుడు నిమిత్తం గాని,డబ్బులు లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు కూడా అప్పులు తెచ్చుకొని,జీవనం సాగిస్తున్నాము. మాకు ఇప్పటికైనా ఉపాధి హామీ పథకం ఇప్పించి. లేకపోతే ఈనెల 18వ తారీకు నాడు పి టి జి సంక్షేమ సంఘం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించాలని నిర్ణయించుకున్నాము. ఈ కార్యక్రమానికి కొర్రగాషన్న కొర్ర మహేష్ సీదరి రాజబాబు,కొర్ర గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## తానాంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభించిన జడ్పిటిసి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం తానాం గ్రామంలో జడ్పిటిసి పి ఎస్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి వైకాపా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్స్, వాలంటీర్స్ మరియు గృహసారథులు , తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలో అధికారులు వెల్లడి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ ఉపాధి హామీ పథకం పంచాయతీరాజ్ శాఖల పరిధిలో రూ 7.75 లక్షలు పశు సంవర్ధక శాఖలో మినీ గోకులం షెడ్లు పేరుతో రూ 7.89 లక్షలు వెరసి మొత్తంగా రూ 15.65 లక్షలు వరకు నిధులు దుర్వినియోగం జరిగినట్లు సామాజిక తనిఖీల్లో నిర్ధారణ అయినట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు 2021 - 22 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం పి ఆర్ సోషల్ ఫారెస్ట్ గ్రామీణ మంచినీటి సరఫరా ఎస్ ఎస్ ఏ పశు సంవర్ధక శాఖల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై చేపట్టిన సామాజిక తనిఖీలపై మంగళవారం మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు 24 గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకంలో రూ 13.92 కోట్లతో 1001 పనులు పంచాయతీ రాజ్ లో రూ 38.13 లక్షలతో 102 పనులు పశుసంవర్ధక శాఖలో రూ 11.38 లక్షలు సోషల్ ఫారెస్ట్ లో రూ 2.78 లక్షలు తో 7 పనులు గ్రామీణ మంచినీటి సరఫరా విభాగంలో రూ 18.20 లక్షలతో 4 పనులు మొత్తంగా కలిపి అన్ని శాఖల్లోనూ రూ 17.17 కోట్లు నిధులతో చేపట్టిన 1161 పనులపై గ్రామస్థాయిలో సామాజిక తనిఖీలు నిర్వహించినట్లు సామాజిక తనిఖీ ఎస్ ఆర్ పి సిహెచ్ రాజు ప్రజా వేదికలో నివేదించారు పిఆర్ శాఖలో 15 చోట్ల బల్క్ మీల్స్ సెంటర్లు మరుపాకలో రెండు సిమెంట్ రోడ్లు నిర్మించకుండానే రూ 7.61.733 బిల్లులు పేమెంట్ చేశారని పనులు మాత్రం ఎక్కడా జరగలేదని వెల్లడించారు పనులు చేపట్టకపోయినా అడ్వాన్స్ రూపంలో సిమెంట్ బస్తాలు తీసుకున్నట్లు తెలిపారు మరుపాకలో రెండు చోట్ల సిమెంట్ రోడ్లు నిర్మాణానికి బిల్లులు సిమెంట్ అడ్వాన్స్ గా తీసుకున్న పనులు జరగలేదన్నారు పశుసంవర్ధక పరిధిలో 35 గోకులం షెడ్ల కోసం రూ 7.89.900 నగదు ను బిల్లులుగా డ్రా చేసినట్టు ఎం బుక్ లో చూపించిన వాటికి సంబంధించిన రికార్డుల్లో చూపించలేదని ఎవరెవరికి ఎంత పేమెంట్లు చేశారు లబ్ధిదారుల పేర్లు లేవని తెలిపారు ఉపాధి హామీ పథకానికి సంబంధించి బినామీ మస్టర్లు కొలతల్లో తేడాలు ద్వారా రూ 13. 636 వేలు నిధులు దుర్వినియోగం జరిగినట్లు తేల్చారు మినీ గోకులం షెడ్లకు సంబంధించి రూ 79 లక్షలకు రికార్డులు చూపించకపోవడంతో షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని పి ఆర్ ఉపాధి పనుల్లో జరిగిన నిధులు ధుర్వినియోగం రికవరీ చేస్తామని డిఆర్ డిఏ పిడి రోజా రాణి తెలిపారు. చిన్నపచిలా ఉపాధి పనులు చేపట్టాలని పీఏసి ఎస్ పర్సన్ ఇంచార్జి కోమిర ప్రసాద్ తదితరులు అధికారులు దృష్టికి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ పైల రాజు, వైస్ ఎంపీపీ దంట్ల వెంకట రమణ,ఎంపీడీఓ వెంకన్న బాబు, ఏపీడి మణి కుమార్,ఏపీఓ కాశీ తదితరులు పాల్గొన్నారు

# 82వ వార్డులోజగనన్నే మా భవిష్యత్తు ప్రారంభించిన జానీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి 82 వ వార్డు మూడో సచివాలయం శ్రీరామ్ నగర్ లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు, అనకాపల్లి సచివాలయం కన్వీనర్ మందపాటి జానకిరామరాజు (జానీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గృహానికి లబ్ధి చేకూర్చిన జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ, సానుకూలత ఉందన్నారు. దీనిని ఎన్నికల వరకూ తీసుకువెళ్లి, ఓట్ల రూపంలో మలుచుకోవల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ప్రతీ ఇంటికి లబ్ధి చేకూర్చిన ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి వారి సానుకూలత, అభిప్రాయాలు సూచనలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని తుమ్మపాలలో గౌరవ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారని వివరించారు. యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునూరు శ్రీనివాసరావు, చవితిన నూకరాజు, సింగంపల్లి నాగరాజు, నల్లమర్ల కొండలరావు ఈదలపాక మంగరాజు, మారేడుపూడి ఈశ్వరరావు, బొండా వాసు, డొంక సత్తిబాబు, బొండా సంగమేశ్వరరావు, పేలూరు కళ్యాణ్, సిహెచ్ దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు మాట్లాడుతూ స్థానికుల అభిప్రాయాలను, ప్రభుత్వం పట్ల వారికి ఉన్న ఆదరణను వివరించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది గురువారం మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా జిల్లా పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేశారు నాతవరం మండలం, తాండవ జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పద వ్యక్తిని తనిఖీ చేయగా, 4 కేజీల గంజాయిని నిందితుని వద్ద స్వాధీనం చేసుకుని, అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన నాతవరం పోలీసులు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 5 కేసులు నమోదుచేసి, 6గురిని అదుపులోకి తీసుకొని, 11 లీటర్ల నాటు సారా, 2 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 36 మంది పై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మంది పై కేసులు నమోదు చేశారు.ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 80 మంది పై కేసులు నమోదు చేశారు ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై లి536లి కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,52,595/- లను విధించారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 10 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,10,044 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,720 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద గస్తీ నిర్వహిస్తూ, చోరీలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబా ల తనిఖీలు చేస్తున్నారు.

పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి, నేరాలు నివారించేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించడం మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తున్నారు.

## నడక ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అనకాపల్లి లో ఉన్న మూడు వాకర్ క్లబ్ సభ్యులు ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో ఉదయ గంటలకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీపీ వన్, డాక్టర్ డి డి నాయుడు, నడక యొక్క ప్రయోజనాలు పై వాకర్స్ లో ఉత్తేజం కలిగేలా ఉపన్యసించారు. నడక వల్ల శరీరంలో రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగు పడుతుంది, నాడీ వ్యవస్థ మెరుగు పడుతుంది, గుండె ఆరోగ్యము మెరుగవుతుంది, పక్షవాతం రాకుండా ఉంటుంది, సుగర్ వ్యాధులు నయం అవుతాయి. రోజూ నడవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కీళ్ల నెప్పులు, అధిక బరవును తగ్గించ డానికి సులువైన మార్గం నడక. అలాగే మనలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ పెరగడానికి సహాయపడుతుంది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అనకాపల్లి, ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ వాకర్స్ క్లబ్ , ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. చక్కని ఆరోగ్య సలహాలు అందించిన డాక్టర్ డి డి నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

పైసా ఖర్చు లేకుండా నడుద్దాం, అందరినీ నదిపిద్దాం, మన ఆరోగ్యాన్ని మెరుగు పరుచు కుందాం- ఆరోగ్య సమస్యలను దూరం చేసుకుందాం. అని వాకర్స్ సభ్యులు అన్నారు.

## శ్రీ క్షేత్రమ్ లో భక్తి శ్రద్ధలతో సుదర్శన హెూమం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో భక్తి శ్రద్ధలతో ప్రపంచ శాంతిని అభిలషిస్తూ శుక్రవారం ఉదయం సుదర్శన హెూమం గావించారు. చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకుని వేదమంత్రాల నడుమ ప్రపంచశాంతిని కోరుతూ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా సుదర్శన హెూమం గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ మన్నే , రాధాకృష్ణ భక్తులు పాల్గొన్నారు,

## త్రినాధుని సత్కరించిన అయ్యన్న



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సి హెచ్ అయ్యన్న పాత్రుడు నర్సీపట్నంలో తమ స్వగృహంలో విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి ఇటీవల ఉత్తరాంధ్ర జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన క్లస్టర్ ఇంచార్జ్ పోలవరపు త్రినాధుని శుక్రవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలోఅనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలాగోవింద సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర ఇంచార్జ్ మల్ల సురేంద్ర, పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, అన్ని నియోజకవర్గాల్లో భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ని చూడాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అందుకు ఉదాహరణ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించారని తెలియజేస్తూ ప్రతి కార్యకర్త, నాయకులు, అందర్నీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేయాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల నానాజీ, నియోజవర్గ మీడియా కో -ఆర్డినేటర్ భానుచందర్ (అఖి) తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో వాసవి క్లబ్స్ వారి ఆర్థిక సాయం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** కొత్తకోట కు చెందిన కలగర్ల బుచ్చిరాజు ఇటీవల తీవ్ర అనారోగ్యం తో మృతి చెందడంతో పేదవారైనా వారి కుటుంబమునకు ఆర్థిక సహాయం గా కొత్తకోట వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు రూ.31,600 నగదును అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరీ, క్లబ్ సభ్యులు కేదారి శెట్టి రమేష్,పెంటపాటి అశోక్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కె. గున్నాజీ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కారణం చేతనైనా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆర్యవైశ్య కుటుంబాలకు కొత్తకోట వాసవి క్లబ్స్ ఆసరాగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్-మా భవిష్యత్తు నువ్వే జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి వర్యులు దాడి వీరభద్రరావు ఆదేశాలతో అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ సూచనలతో, 'జీవీఎంసీ 80 వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం మ నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం గవరపాలెం పల్లపు వీధి 19వ సచివాలయం పరిధి నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కొణతాల నీలిమ పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం గురించి అందరికీ వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వం కి ఈ ప్రభుత్వం తేడాలు అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వని ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఆమె తెలియజేశారు. ప్రతి ఇంటి యజమాని అనుమతితో జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లు గోడకు అంటించారు, సెల్ఫ్ స్టిక్కర్లు అందజేశారు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అని తెలుసుకున్నారు. ప్రతి ఇంటి యజమాని నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి విశేష స్పందన లభిస్తుందని ఆమె తెలియజేశారు. వైస్సార్సీపీ సచివాలయ సమన్వయ కర్త

కొణతాల మురళి కృష్ణ మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని పథకాలు వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బందితో ప్రజలకు అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటి యజమాని కార్పొరేటర్ నీలిమ భాస్కర్ గెలిచిన నాడు నుండి ప్రతిరోజు వార్డు అంత పరిశీలిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరిని ఆమె తెలుసుకుంటారని ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వైసీపీ నాయకులు సూరిశెట్టి గిరి, ఆళ్ల శంకర్, పేట్ల నాగేశ్వరరావు, పెంటకోట సన్యాసినాయుడు, కాండ్రేగుల రాము,దాడి త్రినాథ్, కాండ్రేగుల రామలింగేశ్వరరావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, దాడి కృష్ణ మహేష్, పెట్ల పరదేశి నాయుడు, సూరిశెట్టి గణేష్,టెక్కలి లక్ష్మి, మల్ల హైమ ,రాపేటి లోకేష్, వాలంటరీలు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై
# ఏప్రిల్ 14 నుంచి సిపిఎం, సిపిఐ విస్తృత ప్రచారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజు నుంచి 30 వరకు జిల్లాలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో విస్తృతమైన ప్రచారం నిర్వహించి భవిష్యత్‌లో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు అన్నారు. సిపిఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 15 రోజుల పాటు నిర్వహించనున్న క్యాంపెయిన్ వివరాలను వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు, భారాలపై జిల్లా, నియోజకవర్గం, మండల కేంద్రాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారన్నారు.

మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయకపోవడంతో జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో అనకాపల్లి జిల్లాకు సాగు నీటి సౌకర్యం కల్పించే పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తికాలేదని తెలిపారు. విశాఖపట్నం సీటీప్లాంట్ ప్రైవేటీకరించడం, పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా మార్చడంతో అచ్యుతాపురం సెజ్, బ్రాండిక్స్, పరవాడ ఫార్మా ఇతర పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై పోరాడుతున్న సంఘాలపై నిర్బంధం ప్రయోగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాసి నిరంకుశ పద్ధతుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వున్నాయన్నారు. ప్రజాస్వామిక హక్కులు పరిరక్షణ, జిల్లా సమగ్రాభివృద్ధి వంటి లక్ష్యంతో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా విస్తృతమైన క్యాంపెయిన్ ఉమ్మడిగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా విస్తృతమైన ప్రచారం న్విహించనున్నట్లు తెలిపారు. ప్రజలపై భారాలు మోపి కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు పూడిగం చేస్తున్నాయని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, నాలుగు సహకార షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. మూతవేసిన తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామునాయుడు, రాజాన దొరబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీరామ్, అల్లు రాజు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం అరకు వేలి మండల కేంద్రం లో భారత రాజ్యాంగ నిర్మాత గౌరవనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద లిఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ శ్రీమతి పాచి పెంట శాంతకుమారిలి ఆధ్వర్యంలో అసెంబ్లీ సాక్షిగా వైసీపీ పార్టీ గిరిజనులకు వెన్నుపోటు పొడుస్తూ అన్యాయంగా బోయ.బెంతు ఒరియా బి సి ఎ గిరిజనేత్రుల కులస్తులకు గిరిజన ఉప కులంలో చేర్చడాన్ని కాంగ్రెస్ పార్టీ నుండి త్రీవంగా వ్యతిరేకిస్తున్నాము వైసిపి పార్టీ ఈ నాలుగు సంవత్సరాలలో అధికారం వచ్చినప్పటినుండి గిరిజన హక్కులు చట్టాలు తూట్లు పొడుస్తుంది రాష్ట్రంలో ఉన్న గిరిజన శాసనసభ్యులు గిరిజన హక్కులు. చట్టాలు. కాపాడటం కోసం పూర్తిగా విఫలమయ్యారు ఎమ్మెల్యేలు ఫెయిల్ అయ్యారు. ఇప్పటికైనా మేల్కొని పోరాటానికి ముందుకు రావాలి మీ యొక్క అధికారాన్ని చిత్తశుద్ధిని నిరూపించు కుండి జీ. ఓ ఎంఎస్ నెంబర్ 3 రద్దు చేసి.నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దీని మీద ఎటువంటి చలనము లేదు వైసిపి పార్టీ. గిరిజనులకు దగా. దగా మోసము చేస్తుంది. ఎస్సీ. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి గిరిజనులకు మోసం చేశారు ఐటీడీఏ పరిధిలో బ్యాక్ లాగ్ పోస్టులు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించకుండా గిరిజన శిశు మరణాలకు వైసిపి రాష్ట్ర ప్రభుత్వం కారణమైంది ఆశ్రమ పాఠశాలలో మృతి చెందిన విద్యార్థి విద్యార్థులకు వైసిపి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలి తక్షణమే నష్టపరిహారం కల్పించాలి గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది వైసిపి పార్టీ గిరిజన వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు వైసిపి వైరస్ నుండి బయటకు రండి మోసం. దగా చేస్తున్న వైసీపీ పార్టీకి ఇప్పటికైనా గిరిజన ప్రజాప్రతినిధులు మేల్కొనాలి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అదేవిధంగా బోయ బెంతు ఒరియా బీసీ.ఏ కులస్తులకు అసెంబ్లీలోగిరిజన జాబితాలో చేర్చడానికి తీర్మానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి మోహన్ రావు కే పోతురాజు. బి భగత్ రాం. ఎం ప్రేమ్ కుమార్ పి.చిన్న స్వామి. బీ రఘు టీ.బీ భీమారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణపురంలో ఈ ఏప్రియల్ 3వ వారంలో 2744 టిడ్కో గృహాల ప్రారంభోత్సవం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ మూడు వ వారంలో గృహాలు ప్రారంభం అని నేడు టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.అధికారిక పర్యటనలో భాగంగా సత్యనారాయణపురంలో నిర్మాణములో ఉన్నటువంటి 2744 గృహ సముదాయాలలో నిర్మాణ పనులను టిడ్కో ఇంజనీరింగ్ కాంట్రాక్టింగ్ ఏజన్సీ సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది. టిడ్కో ఇళ్లకు సంబంధించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు ఏజెన్సీ సిబ్బందికి తెలియజేయటం జరిగింది. ఇంకనూ పూర్తి చేయవలసిన గృహ సముదాయాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏప్రియల్ మూడవ వారం నాటికి లబ్దిదారులకు అందించే దిశగా కార్యాచరణ చేపట్టాలని కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారికి అధికారులకు ఆదేశించడం జరిగిందిఇప్పటికే రాష్టంలో గత మూడు నెలల్లో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇప్పటికే ఏభై వేలు గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ ఏప్రియల్ నుండి జూన్ 2023 వరకు ప్రభుత్వం నిర్దేశించిన విధముగా ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశించడమైనది. విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో జి వి ఎం సి అధికారులు టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించడం జరిగింది. తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి , జోనల్ కమీషనర్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ ,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు .ఉమా మహేశ్వరి , జి వి ఎం సి యూ సి డి అధికారులు వారి సహోద్యోగులు సి.ఎల్.టి.సి సభ్యులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నౌకాదళ కమాండో గోవింద్‌కు ఘనంగా అంతిమ వీడ్కోలు



**విజయనగరం:** తూర్పు నౌకాదళంలో మెరైన్ కమాండోగా శిక్షణ పొందుతూ కోల్‌కతాలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన చందక గోవింద్ భౌతిక కాయానికి ఆయన స్వగ్రామమైన పర్లలో శుక్రవారం అభిమానులు, స్నేహితులు, బంధువుల అశ్రునయనాల మధ్య పూర్తి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. విశాఖ నుంచి నావికాదళ అధికారులు గోవింద్ భౌతిక కాయాన్ని పర్ల గ్రామానికి శుక్రవారం ఉదయం సైనిక వాహనంలో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన, పరిసర గ్రామాలకు చెందిన యువత పెద్ద ఎత్తున మోటారు సైకిళ్లతో అంతిమయాత్రలో పాల్గొని పర్లలోని గోవింద్ ఇంటికి ఆయన భౌతిక కాయాన్ని తీసుకువెళ్లారు. గోవింద్ విధులు నిర్వహిస్తున్న విశాఖలోని ఐ.ఎన్.ఎస్.కర్ణ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ చేతన్ ఆర్ ఉపాధ్యాయ గోవింద్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. ఐ.ఎన్.ఎస్.కర్ణలో విధులు నిర్వహిస్తున్న గోవింద్ సహ అధికారులు, సిబ్బంది అంత్యక్రియల్లో పాల్గొని తమ సహచరుడికి ఘనంగా నివాళులు అర్పించారు.

జిల్లా యంత్రాంగం తరపున చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి అప్పారావు, స్థానిక ఇన్‌ఛార్జి తహశీల్దార్‌లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున గోవింద్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లు నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు కూడా అంత్యక్రియలకు హాజరయ్యారు.

**గోవింద్ కుటుంబాన్ని ఆదుకుంటాం: బొత్స ఝాన్సీ లక్ష్మి**

అమర జవాన్ చందక గోవింద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి హామీ ఇచ్చారు. చీపురుపల్లి మండలంలోని పర్ల గ్రామంలో గోవింద్ మృత దేహానికి సైనిక లాంచనాలతో శుక్రవారం అంత్య క్రియలు జరిగాయి. వందలాది మంది గ్రామస్థులు భారీ వూరేగింపు మధ్య, అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

ఈ కార్యమానికి బొత్స ఝాన్సీ లక్ష్మి హాజరై, గోవింద్ కుటుంబాన్ని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంత్యక్రియలకు హాజరైన నేవీ, సైనిక సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడారు. వెంటనే పించన్ మంజూరు చేయాలని, ఆ కుటుంబానికి అండాల్సిన సహాయం త్వరగా అందేలా చూడాలని కోరారు. అవసరమైన సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని తహశీల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, ఇప్పిలి అనంత, బెళ్ళాన వంశీ, గణేష్ తదితర నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488